వార్డు సభ్యుల పదవులకు 6 నామినేషన్లు

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో జరగనున్న పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియలో రెండో రోజు బుధవారం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయని జిల్లా పంచాయతీ అధికారి జివికె.మల్లికార్జునరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉండి మండలం కలిసిపూడిలో రెండు నామినేషన్లు, ఆకివీడు మండలం అజ్జమూరు, తణుకు మండలం తేతలి, పాలకొల్లు మండలం చింతపర్రు, గణపవరం మండలం గణపవరం వార్డు సభుల పదవులకు ఒక్కో నామినేషన్ దాఖలయ్యాయని డిపిఒ పేర్కొన్నారు.

కళ్లలో 'కలక'లం..!

ఉమ్మడి జిల్లాలో విజంభిస్తున్న కళ్ల కలక బాధితుల్లో అత్యధికం చిన్నారులే

రోజురోజుకీ పెరుగుతున్న బాధితులు

ప్రజాశక్తి - భీమవరం

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కళ్ల కలక విజృంభిస్తోంది. ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే లక్షణం ఉండటంతో గంటల వ్యవధిలో బాధితుల సంఖ్య పెరుగుతోంది. హాస్టళ్లు, స్కూళ్లలో కళ్ల కలక బారిన పడిన చిన్నారుల సంఖ్య పెరుగుతోంది. వాతావరణంలో మార్పులు, రసాయనాలు, వాహనాల పొగ, సౌందర్య ఉత్పత్తుల వాడకం, దుమ్ము, ధూళి, పెంపుడు జంతువులు, పుప్పొడి వల్ల కళ్ల కలక వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఈ వ్యాధి బారిన పడుతున్న వారిలో చిన్నారులే అత్యధికం. జిల్లాలో అనేక పాఠశాలల్లోని చిన్నారులు ఈ వ్యాధి బారినపడ్డారు. కళ్ల కలక బాధితుల సంఖ్య పెరగడంతో ప్రభుత్వాస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. దీంతో ఒపి సంఖ్య కూడా గణనీయంగా నమోదవుతుందని వైద్యులు చెబుతున్నారు. జిల్లాలో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా అందరూ వ్యాధి బారిన పడుతున్నారు. పాఠశాలల్లో ఒకరి నుంచి మరొకరికి వ్యాధి సోకుతుంది. అలా వారి తల్లిదండ్రులకూ వ్యాపిస్తోంది. ఈ వ్యాధితో ప్రభుత్వ ఉద్యోగులు సైతం సెలవులు పెడుతున్న పరిస్థితి ఉంది. బాధితుల్లో ఎక్కువ మంది ఔషధ దుకాణాల్లో దొరికే చుక్కల మందు వినియోగిస్తున్నారు. కొద్ది రోజులుగా ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని అన్ని ప్రాంతాల్లో దీని ప్రభావం కన్పిస్తోంది. ఇది సోకితే కళ్లలో మంట, దురదతోపాటు కళ్ల చుట్టూ వాపు వస్తోంది. చిన్న పిల్లలు కళ్లను నలపడం వల్ల లోపలి భాగంలో తెల్లటి పొర, వెనుక భాగంలో ఉండే కంజంక్టైవా దెబ్బతినే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే గతంతో పోలిస్తే కళ్ల కలకలు గణనీయంగా పెరిగాయని వైద్యులు చెబుతున్నారు. వాతావరణంలో మార్పులు బ్యాక్టీరియా రసాయనాల వంటి కారణాలతో ఇది మరింత వ్యాప్తి చెందుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే భయపడాల్సిన అవసరం ఏమీ లేదని నాలుగు రోజుల్లో తగ్గిపోతుందని వైద్యులు సూచిస్తున్నారు.

కళ్ల కలక అంటే ఏమిటి?

కంటి గుడ్డు చుట్టూ ఉండే తెల్లని పొర, కంటి రెప్పల వెనుక ఉండే పొరను కండెక్టైవా అంటారు. కళ్లు తెరచి ఉండటంతో దుమ్ము ధూళి, వేడి, చలి, నీళ్ల ఏదైనా ప్రభావం చూపించొచ్చు. దీంతో ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. దానినే కళ్ల కలక అంటాం.

కళ్ల కలక ప్రమాదకరమా.. ఎవరికి.. ఎందుకు..?

మాములుగా బ్యాక్టీరియా ద్వారా సంక్రమించిన కళ్ల కలక వారం రోజుల్లో తగ్గిపోతుంది. అయితే వైరస్ వల్ల సంక్రమించింది మూడు వారాల వరకు ఉంటుంది. నెలల పిల్లలకు లేదా రోజుల పసి పిల్లలకు ఇది కొంచెం ప్రమాదకరం. కళ్లకలక లేదా కంజక్టివిటీస్ ముదిరి తెల్లకన్ను గుడ్డు పక్కన ఉండే నల్ల గుడ్డు (కార్నియా) మీద ప్రాణి కెరటయటిస్‌గా మారి అది తగ్గాక చిన్న లేదా పెద్దగా తెల్ల మచ్చలు ఏర్పడుతాయి దీనినే కార్నియల్ స్కార్స్ అంటారు. దీని ద్వారా చూపు మందగిస్తుంది. కొందరిలో ఈ కార్నియా పూర్తిగా అలసర్ (తెల్లటి మచ్చ) అయ్యి చిన్న రంధ్రం ఏర్పడి పూర్తిగా చూపు పోయే ప్రమాదం ఉంది.

కళ్ల కలక లక్షణాలు..

కన్ను ఎర్రగా మారడం, కంటి నుండి నీరు కారడం, కంటి రెప్పలు వాపు లేదా ఉబ్బిపోవడం. నిద్రపోయినప్పుడు కళ్ల రెప్పలు అంటుకుపోవడం. కంటి నుండి పుసి రావడం. కంటి నొప్పి, దురద, మంట వంటి లక్షణాలు ఉంటే కళ్ల కలక వచ్చినట్లు నిర్ధారించుకోవాలి.

కళ్ల కలకకు చికిత్స ఇలా

కళ్ల కలక వస్తే ఆందోళనకు గురికాకుండా చికిత్స చేయించుకోవచ్చు. మార్కెట్లో కూడా ఈ కళ్ల కలకకు సంబంధించి అనేక మందులు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా కళ్ల కలక వచ్చినవారు యాంటీ బయోటిక్ ఐ డ్రాప్స్, లూబ్రికేటింగ్ ఐ డ్రాప్స్, అరుదైన పరిస్థితుల్లో పెయిన్ కిల్లర్స్ వాడాల్సి ఉంటుంది.

జాగ్రత్తలు తీసుకోండిలా

మన పరిసరాల్లో (కార్యాలయాలు, స్కూళ్లు, కాలేజీలు, ఆసుపత్రులు, వాణిజ్య సంస్థలు) ఎవరికైనా కళ్ల కలక సోకితే వారికి

కొంచెం దూరంగా ఉండటం తప్పనిసరి. వారు వాడిన వస్తువులు టవల్స్, సబ్బులు వంటివి తాకరాదు. పొరపాటున ముట్టుకున్నా తరచూ నీటితో చేతులను శుభ్రపర్చుకుంటూ ఉండాలి. కళ్ల కలక వస్తే కళ్లద్దాలు వాడటం చాలా అవసరం.

కళ్ల కలక సాధారణ కంటి జబ్బు..

సిహెచ్‌వి.రంగమనాయుడు, పిహెచ్‌సి వైద్యులు, పాలకోడేరు

కళ్ల కలక అనేది చాలా సాధారణ కంటి జబ్బు. అయినా మొదట్లోనే దానిని నివారించుకోవాలి. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేకున్నా తగు జాగ్రత్తలు పాటిస్తూ కళ్లను మంచి నీటితో శుభ్రపర్చుకుంటూ ఉంటే అరికట్టొచ్చు. పరిస్థితి తీవ్రతను బట్టి కంటి వైద్యులను సంప్రదించాలి. మండలంలోని అన్ని పిహెచ్‌సిలు, సబ్ సెంటర్లలో ఐ డ్రాప్స్ అత్యధిక మోతాదులో అందుబాటులో ఉన్నాయి. మూడు, నాలుగు రోజుల్లో తగ్గిపోయే కళ్ల కలక పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా చిన్నారులు, విద్యార్థులు తగు జాగ్రత్తలు పాటించాలి.

అభివాదం చేస్తున్న నేతలు

మోడీని దింపాలి.. దేశాన్ని కాపాడాలి

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో బిజెపి విధానాలపై పోరు

మహాధర్నాలో కార్మిక, ప్రజాసంఘాల నేతలు

ప్రజాశక్తి - భీమవరం

క్విట్ ఇండియా స్తూపం వద్ద అమరులకు నివాళులర్పిస్తున్న నేతలు

క్విట్ ఇండియా ఉద్యమంతో దేశానికి స్వాతంత్రం ఇచ్చి బ్రిటీష్ వారు దేశాన్ని విడిచి వెళ్లారని అంత ప్రాముఖ్యత ఉన్న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తూ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న బిజెపిని తరిమికొట్టాలని నేతలు పిలుపునిచ్చారు. మోడీ అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడంతోపాటు మోడీని గద్దె దింపి, దేశాన్ని కాపాడాలని, ఆ విధంగా ప్రతిఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని ప్రతినబూనారు. కార్మికులు, ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్లకు దేశాన్ని ధారాదత్తం చేస్తున్న మోడీని గద్దె దింపండి.. దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిఐటియు, ఎఐటియుసి, టియుసిసి, రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా క్విట్ ఇండియా స్తూపం వద్ద అమరవీరులకు కార్మిక, ప్రజాసంఘాల నేతలు నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు, రైతుసంఘం జిల్లా నాయకులు నరసింహమూర్తి, ఎఐటియుసి నాయకులు చెల్లబోయిన రంగారావు అధ్యక్షత వహించి మాట్లాడారు. మోడీ పాలనలో ఎవరూ సంతోషంగా లేరన్నారు. కార్పొరేట్లకు రూ.14 లక్షల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఈ ఉద్యమంలో భీమవరం ప్రాంతానికి ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. పోలీస్ స్టేషన్‌పై బ్రిటీష్ జెండా తొలగిస్తున్న సమయంలో కాల్పులు జరిగాయని, ఈ కాల్పుల్లో ఇక్కడి వారు వీరమరణం పొందారని గుర్తు చేశారు. నేడు కేంద్రంలో ఉన్న బిజెపికి, బ్రిటీష్ పాలనకు తేడా లేదన్నారు. విభజించు-పాలించు నినాదంతో పరిపాలన సాగిస్తుందన్నారు. చెత్త పన్ను దగ్గర నుంచి అన్ని భారాలు ప్రజలపై మోపిందని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ అప్పట్లో తెల్ల దొరలు దోచుకుంటే ప్రస్తుతం నల్ల దొరలు దేశాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరేరాం మాట్లాడుతూ ఢిల్లీ రైతాంగ పోరాటంలో 750 మంది రైతులు మృతి చెందారని గుర్తు చేశారు. నాడు ఇచ్చిన హామీలేవీ మోడీ అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టియుసిసి నాయకులు లంక కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశభక్తి గురించి, స్వాతంత్రం గురించి మాట్లాడే హక్కు నేటి పాలకులకు లేదన్నారు. రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబూరావు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో బిజెపిగాని, ఆర్‌ఎస్‌ఎస్‌గానీ పాల్గొనలేదన్నారు. దేశాన్ని దోచేస్తున్న బిజెపికి వ్యతిరేకంగా టిడిపి, వైసిపి, జనసేన మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. శ్రామిక మహిళ జిల్లా కార్యదర్శి డి.కళ్యాణి మాట్లాడుతూ మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు పెరిగాయన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ఇచ్చిన హామీలేవీ అమలు చేయడం లేదన్నారు. నల్లధనం తెస్తామని చెప్పిన బిజెపి పెద్ద నోట్లు రద్దు చేసి మరింత భారాన్ని మోపిందన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ మాట్లాడుతూ దేశం ప్రమాదకర పరిస్థితుల్లో ఉందన్నారు. మరో స్వాతంత్రోద్యమానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. తొలుత సిఐటియు కార్యాలయం నుంచి క్విట్ ఇండియా స్తూపం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు ఎం.వైకుంఠరావు, ఎం.ఆంజనేయులు, షేక్ వలీ, చైతన్యప్రసాద్, ఎం.రామాంజనేయులు, డి.నాగు తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన అభ్యుదయ, దేశభక్తి గీతాలు ఆకట్టుకున్నాయి.

తాడేపల్లిగూడెం: కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కార్మికులు, రైతులు, ప్రజలు సన్నద్ధం కావాలని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ పిలుపునిచ్చారు. కేంద్ర కార్మికసంఘాల పిలుపు మేరకు క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆర్‌టిసి డిపో వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సోమసుందర్ మాట్లాడారు. కార్యక్రమంలో నేతలు ఓసూరి వీర్రాజు, పడాల శ్రీనివాస్, కళింగ లక్ష్మణరావు మాట్లాడారు.

దేశ రక్షణకు ప్రజలంతా ఐక్యమవ్వాలి

పలుచోట్ల మతోన్మాద దిష్టిబొమ్మల దహనం

గణపవరం మండలం పిప్పరలో..

ప్రజాశక్తి - భీమవరం

మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని రక్షించుకునేందుకు ప్రజలందరూ ఐక్యమవ్వాలని దళిత, ప్రజా సంఘాల జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం అంబేద్కర్ చౌక్ వద్ద కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కులోన్మాదం, క్విట్ మతోన్మాదం నినాదంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకొచ్చిన మోడీ ప్రభుత్వం దళితులు, గిరిజనులపై మనువాద, మతోన్మాద విధానాలను శరవేగంగా అమలుచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్విట్ ఇండియా స్ఫూర్తితో మతోన్మాద శక్తులను గద్దె దించేలా ప్రజలందరూ ఐక్యం కావాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా అధికారంలో ఉన్న మోడీషా వ్యూహం దేశానికే ప్రమాదకరంగా మారుతోందన్నారు. దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి డి.కళ్యాణి మాట్లాడుతూ మహిళలను మనుషులుగా చూడని మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.పెద్దిరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.ధనుష్ మాట్లాడుతూ మోడీ పాలనలో నిరుద్యోగ సమస్య మరింత అధికమైందన్నారు. విశ్వ విద్యాలయాల్లో సైతం కులం, మతం పేరుతో విద్యార్థులను రెచ్చగొడుతూ ఘర్షణలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాతిరెడ్డి జార్జి, మహిళా కన్వీనర్ జక్కంశెట్టి వెంకటలక్ష్మి, జిల్లా నాయకులు శేషపు అశ్రియ్య, కెవిపిఎస్ నాయకులు బాతు రామస్వామి, ఎపి బహుజన జెఎసి రాష్ట్ర కో ఛైర్మన్ దుండి అశోక్, ఖండవల్లి వెంకన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రసాద్, గణేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాపాక రమేష్, సిఐటియు నాయకులు కోదండం పాల్గొన్నారు.

భీమవరం అంబేద్కర్ సెంటర్లో నిరసన తెలియజేస్తున్న నేతలు

ఉండి : క్విట్ ఇండియా స్ఫూర్తితో మతోన్మాదంపై యువత పోరాడాలని కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపి పిలుపునిచ్చారు. పాందువ్వలో అంబేద్కర్ విగ్రహం వద్ద మణిపూర్‌లో జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా మతోన్మాదం దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాద ఎజెండాను శరవేగంగా అమలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మత ఘర్షణలు ప్రేరేపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ సభ్యులు ఎం.ప్రశాంత్, ఎస్.రాజేష్, మోహన్, ఎస్.బాలాజీ, ఇజ్రాయిల్, పి.రామారావు, ఒ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉండి మండలం పాందువ్వలో..

గణపవరం : క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పిప్పర అంబేద్కర్ విగ్రహం వద్ద కుల మతోన్మాద దిష్టిబొమ్మను నాయకులు బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు నత్తా సుబ్బారావు అధ్యక్షత వహించారు. అనంతరం కెవిపిఎస్ మండల కార్యదర్శి చిన్నం చిన నాగేశ్వరరావు మాట్లాడుతూ క్విట్ ఇండియా స్ఫూర్తితో ప్రజలందరూ మతోన్మాదాన్ని వ్యతిరేకించాలన్నారు. సిఐటియు మండల అధ్యక్షులు మేడిశెట్టి పెంటారావు మాట్లాడుతూ మత విద్వేషాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కట్టూరి ప్రసాద్, ఎ.చినబాబు, ఎరిచర్ల సతీష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : ముదునూరి

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో 3వ రోజు బుధవారం 27వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన ఇళ్ల స్థలాల దస్తావేజులు, రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం రూ.54 లక్షల నిధులతో పలు సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికీ నేరుగా ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. వార్డుల్లో పర్యటిస్తున్నప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని తెలిపారు. రేషన్, పెన్షన్ తదితర ధ్రువీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండావాలంటీర్లే ఇంటికి తీసుకొచ్చి ఇస్తున్నారని తెలిపారు. విద్య, వైద్య రంగంలో కనీవినీ ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చారని ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ గోరు రమాదేవి సత్తిబాబు, బర్రి శంకర్, చిట్టూరి కృష్ణ, కావలి నాని, డిఇఇ ఆర్.రమేష్‌బాబు, ఎఇఇ మణి, సునీల్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ సమస్యను పరిష్కరించాలి

కలెక్టర్ ప్రశాంతికి వినతి

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతలకు టిహెచ్‌ఆర్ అమలుకు కొత్తగా తీసుకొచ్చిన ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్‌లో వస్తున్న సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి డి.కళ్యాణి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతికి, ఐసిడిఎస్ అడిషనల్ పీడీ విజయలక్ష్మికి సమస్యలు విన్నవించి బుధవారం వినతిపత్రాలు అందజేశారు. అనంతరం కళ్యాణి మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల రెండో తేదీ నుంచి వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ అమల్లో భాగంగా గర్భిణులు, బాలింతలకు టిహెచ్‌ఆర్ ఇవ్వాలని నిర్ణయించారని తెలిపారు. అంగన్‌వాడీలు ఎఫ్‌ఆర్‌ఎస్‌ను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు ఎక్కువ ప్రాంతాల్లో పనిచేయడం లేదన్నారు. దీంతో గర్భిణులు, బాలింతలు ఫుడ్ బ్యాగులు తీసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. సర్వర్లు పనిచేయకపోవడం, నమోదుకు టార్గెట్ పెట్టడంతో అంగన్‌వాడీలు మానసిక ఒత్తిడితో అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను సానుకూలంగా అర్థం చేసుకొని పరిష్కరించాలని కోరారు. స్పందించిన జిల్లా అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో వైట్ల ఉషారాణి, డి.మార్తమ్మ, విజయలక్ష్మి, రాజమణి ఉన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు, సిఐటియు నేతలు

స్వాతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి

మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

ప్రజాశక్తి - తణుకు

దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్‌టిఆర్ పార్కు, వేల్పూరు, దువ్వ గ్రామాల్లో జరిగిన నా మట్టి - నా దేశం కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన 15 మంది స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను ఎన్‌టిఆర్ పార్కు వద్ద ఏర్పాటు చేసుకోవడం పట్టణానికే వన్నె తెచ్చిందన్నారు. ముఖ్యంగా యువత దేశభక్తితో మెలగాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వాతంత్ర్య దినోత్సవం రోజు వరకూ నా మట్టి - నా దేశం పేరుతో అమరవీరుల జ్ఞాపకార్థం ప్రతి గ్రామ పంచాయతీలో స్మారకాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి వంకా రవీంద్రనాథ్, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళ్యాణమస్తు, షాది తోఫాను వినియోగించుకోవాలి

కలెక్టర్ పి.ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు, షాది తోఫా అందుకున్న జంటలు ఆర్థిక బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు.వైఎస్‌ఆర్ కళ్యాణ మస్తు, వైఎస్‌ఆర్ షాది తోఫా కింద ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న 18,883 జంటలకు రూ.141.60 కోట్లు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ తాడేపల్లి నుండి వర్చువల్‌గా బుధవారం ప్రారంభించారు. స్థానిక కలెక్టరేట్ నుండి వర్చువల్ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 661 జంటలకు వైఎస్‌ఆర్ కళ్యాణ మస్తు ఆర్థిక సహాయం రూ.నాలుగు కోట్ల 48 లక్షల 90 వేలు మంజూరైందని తెలిపారు. 420 బిసి జంటలకు ప్రతి జంటకు రూ.50 వేలు చొప్పున రూ.2.10 కోట్లు, 26 బిసి ఇంటర్ క్యాస్ట్ జంటలకు ప్రతి జంటకూ రూ.75 వేలు చొప్పున రూ.19.50 లక్షలు, ఏడు బిఒసిడబ్ల్యూడబ్ల్యూబి జంటలకు రూ.40 వేలు చొప్పున రూ.2.80 లక్షలు, 10 వికలాంగులైన జంటలకు రూ.1.50 లక్షలు చొప్పున రూ.15 లక్షలు, తొమ్మిది మైనార్టీ జంటలకు రూ.లక్ష చొప్పున రూ.9 లక్షలు, 167 ఎస్‌సి జంటలకు రూ.లక్ష చొప్పున రూ.1.67 కోట్లు, 18 ఎస్‌సి ఇంటర్ క్యాస్ట్ జంటలకు రూ.1.20 లక్షలు చొప్పు రూ.21.60 లక్షలు, 4 ఎస్‌టి జంటలకు రూ.లక్ష చొప్పున రూ.నాలుగు లక్షలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి డి.పుష్పరాణి, డిఎల్‌డిఒ కెసిహెచ్.అప్పారావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉన్నతంగా ఎదగాలంటే చదువుకోవాలి : కలెక్టర్

ఘనంగా ఆదివాసి దినోత్సవం

ప్రజాశక్తి - భీమవరం

గిరిజన సామాజిక వర్గాలు ఉన్నతంగా ఎదగాలంటే చదువుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్లో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీలో ఒకరిగా ఉన్న పెంద్ర వీరన్న నుండి స్ఫూర్తి పొందాలన్నారు. స్కూల్ డ్రాప్ అవుట్ స్థాయి నుంచి తిరిగి కష్టపడి చదువుకోవడం, వారి నైపుణ్యం, భావ వ్యక్తీకరణతో పదవిని అలంకరించారని తెలిపారు. కష్టపడి చదివితే ఉన్నతంగా రాణించవచ్చన్నారు. ఆదివాసీల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. సంచార జాతుల కార్పొరేషన్ ఛైర్మన్ పెంద్ర వీరన్న మాట్లాడుతూ విద్య ద్వారానే గిరిజన సామాజిక వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గిరిజన ఆదివాసీల ఆరోగ్య పరిస్థితులపై కూడా ప్రతినెలా సమీక్షించాలన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి డి.పుష్పరాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ కె.కృష్ణవేణి, జిల్లా అధికారులు, గిరిజన సంక్షేమశాఖ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

కౌలు గుర్తింపు కార్డులిచ్చి, పరిహారం అందించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

ప్రజాశక్తి - భీమవరం

కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు, పంట నష్టపరిహారం అందజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడరు. జిల్లాలో వ్యవసాయ రంగంలో కౌలు రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. నూటికి 70 మంది కౌలు రైతులే పంటలను సాగు చేస్తున్నారన్నారు. వారికి గుర్తింపు కార్డులిచ్చి రుణాలు అందజేసి ఆదుకోవాలని కోరారు. ఆరుగాలం కష్టపడి పంట పండిస్తున్న కౌలు రైతులకు ప్రభుత్వాల నుండి ఎలాంటి ప్రోత్సాహం గానీ, రుణాలు గానీ, పంటలు నష్టపోతే నష్టపరిహారం గానీ అందడం లేదన్నారు. కౌలు రైతులకు కష్టాలు, నష్టాలు, ఆత్మహత్యలే మిగులుతున్నాయన్నారు. వారందరినీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

సాగునీటి ఎద్దడిని అరికట్టాలి

సార్వా సీజన్లో చాలా మండలాల్లో నీటి ఎద్దడి తలెత్తుతోందని బలరాం తెలిపారు. కాళ్ల, ఉండి, పాలకోడేరు, వీర వాసరం, పెనుమంత్ర, ఆచంట, పెనుగొండ, పోడూరు మండలాల్లో శివారు భూములకు సాగునీరు అందడం లేదన్నారు. కొన్ని చోట్ల నారుమళ్లు, నాట్లు ఎండిపోతున్నాయన్నారు. తక్షణం సాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

ప్రజాశక్తి - పోడూరు

మణిపూర్‌లో మహిళలపై అత్యాచారాలు, మారణహోమం ఆపాలని సిఐటియు నాయకులు పిల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు. పోడూరు మండల కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో మహిళలు బుధవారం జెండాలు పట్టుకుని స్థానిక సంతమార్కెట్ నుంచి బస్టాండువరకు ప్రదర్శన చేసి మానవహారం, బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.అమ్మాజీ, పల్లె శ్రీదేవి, సైదాబీబీ, గొర్లసుజాత, భవాని పాల్గొని మాట్లాడారు.

కృష్ణవర్మకు జవ్వాది రంగస్థల పురస్కారం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు కళా పరిషత్ అధ్యక్షుడు కెవి.కృష్ణవర్మ జవ్వాది రంగస్థల పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్‌లోని ఆరాధన సంస్థ లోకం కృష్ణయ్య ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో 28వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవర్మను జవ్వాది రంగస్థల పురస్కారంతో సత్కరించారు. జస్టిస్ నాగ మారుతి శర్మ, సంస్థ అధ్యక్షుడు జి.హనుమంతరావు, యువ కళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. కృష్ణవర్మను పాలకొల్లు కళా పరిషత్ సభ్యులు అభినందించారు.

'వైఎస్ఆర్ కంటి వెలుగు'ను వినియోగించుకోండి

ప్రజాశక్తి - పెనుమంట్ర

కంటి వైద్య పరీక్షలు

నేత్ర సమస్యలు ఉన్న ప్రతిఒక్కరూ వైఎస్ఆర్ కంటి వెలుగు పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని పెనుమంట్ర సర్పంచి తాడిపర్తి ప్రియాంక అన్నారు. బుధవారం పెనుమంట్రలో సర్పంచి ఆధ్వర్యంలో కంటి వెలుగు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి ప్రియాంక మాట్లాడుతూ వృద్ధులకు కంటి పరీక్షలు, శస్త్రచికిత్స చేయించుకునేందుకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. 60 ఏళ్ల లోపు వారికి 50 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు ఆనందరాజు కుమార్ బృందం, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

ప్రజాశక్తి - ఉండి

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ నా మొక్క నా శ్వాస నినాదంతో ముందుకు సాగాలని పిఎంజెఎఫ్ లయన్ జిల్లా గాట్ మెంబర్‌షిప్ కో-ఆర్డినేటర్ ఆర్‌ఎస్.సూర్యనారాయణరాజు అన్నారు. చెరుకువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గాదిరాజు వెంకట రామకృష్ణంరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సూర్యనారాయణరాజు మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన మొక్కలు అందిస్తానని తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మంచి ర్యాంకు తీసుకురావాలి

ప్రజాశక్తి - తణుకు రూరల్

సత్యనారాయణరాజుకు ప్రశంసాపత్రం అందిస్తున్న సుధాకర్

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో తణుకు పట్టణానికి మంచి ర్యాంకు తీసుకురావడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ కెటి.సుధాకర్ అన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అందించి సంపూర్ణ పారిశుధ్యానికి సహకరించిన వ్యాపార సంస్థలు, ఆసుపత్రులు, పాఠశాలలు, గృహ యజమానులు, హోటల్స్ యాజమాన్యాలకు బుధవారం ప్రశంసాపత్రాలు అందించారు. మెరుగైన పారిశుధ్యానికి సహకరించిన 29 మందికి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ ఈశ్వర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోవిందయ్య, ఎఇ శ్రీపతి పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - గణపవరం

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ఐరన్, క్యాల్షియం మాత్రలు వాడాలని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి.సంతోష నాయుడు అన్నారు. ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు.

పాలకొల్లు రూరల్ : లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు డాక్టర్ నవ్య జీవన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఒ ఇందిరా గర్భిణులకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.

సెప్టెంబర్ 9న లోక్ అదాలత్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

సెప్టెంబర్ 9వ తేదీన తాడేపల్లిగూడెం కోర్టు ప్రాంగణంలో నిర్వహించే లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు తెలిపారు. స్థానికంగా బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లిగూడెం పరిధిలోని పట్టణ, గ్రామీణ పోలీసు స్టేషన్స్, పెంటపాడు ఉంగుటూరు, గణపవరం, నిడమర్రు పోలీసు కార్యాలయాలకు సంబంధించిన రాజీ కుదుర్చుకో గల కేసులు, ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలోని మోటార్ వాహనాల కేసులు, జిల్లా స్థాయి కేసులు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

'మిషన్ ఇంద్ర ధనుష్'ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - ఉండి

చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ ఇంద్ర ధనుష్ పేరుతో అందించే వ్యాధి నిరోధక టీకాలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు సూచించారు. మండలంలోని కలిసిపూడి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని డాక్టర్ డి.మహేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది గ్రామంలోని ప్రజలకు అందించే వైద్య సేవలు గురించి అడిగి తెలుసు కున్నారు. చెరుకువాడ గ్రామంలో చిన్నారులకు మిషన్ ఇంద్రధనుష్ పేరుతో అందించే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం ఆజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మేరేమిట్టి మేరె దేశ్ కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు

తాడేపల్లిగూడెం : ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎంతో విలువైనవని బ్యాంక్ ఆఫ్ బరోడా తాడేపల్లిగూడెం శాఖ చీఫ్ మేనేజర్ బి.బంగారయ్య కొనియాడారు. బ్యాంక్ ఆఫ్ బరోడా 116 వార్షికోత్సవాన్ని పురస్కరించు కుని 84 మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికు లకు బ్యాంకు తరపున బుధవారం రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. పడాల వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ, మాధవరం కారుణ్య కేర్ సెంటర్లో వాటర్ కూలర్లు అందించారు.

చంద్రబాబుపై దాడి అప్రజాస్వామికం : మంతెన

ప్రజాశక్తి - ఆకివీడు

చంద్రబాబుపై అధికారపక్షం దాడి చేయించడం అప్రజాస్వామికమని ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు అన్నారు. చంద్రబాబుపై జరిగిన దాడులను ఖండిస్తూ, అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ టిడిపి మండల అధ్యక్షుడు మొటిపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ కార్యాలయం ఎస్.టర్నింగ్ వద్ద స్థానిక జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు ఈ రాస్తారోకోలో ఎంఎల్ఎ మంతెన రామరాజు పాల్గొని మాట్లాడారు.

నూరుశాతం ఫలితాల సాధనకు కృషి

ప్రజాశక్తి - కాళ్ల

రాష్ట్రంలో ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా పదో తరగతి విద్యార్థులు ఫలితాలు సాధించేలా విద్యాశాఖ చర్యలు తీసుకుంటుందని, అధికారులు, ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ వాసుదేవరావు అన్నారు. కాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

మహనీయులను స్మరించుకోవాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసి మనకు స్వేచ్ఛా వాయువులను అందించిన ప్రసాదించిన మహనీయులను, వీరులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవం నా భూమి-నా దేశం, నేల తల్లికి వందనం - వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా బుధవారం వెంప పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొని మాట్లాడారు. తొలుత విద్యార్థులు డ్రమ్స్ వాయిద్యాలతో కలెక్టర్‌కి స్వాగతం పలకగా, పంచాయతీ కార్యాలయం వరకు కలెక్టర్ విద్యార్థులతో కలిసి ర్యాలీగా నడిచారు. అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో మట్టి దీపాలతో అలంకరించి ఏర్పాటు చేసిన నా మట్టి - నా దేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించి, మొక్కను నాటారు.

శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం ప్రకాశం చౌక్‌లో నా మట్టి - నా దేశం కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రశాంతి ప్రారంభించారు. ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులతో ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. కెజిఆర్ఎల్ బి ఫార్మసీ, పీజీ కోర్సెస్, సిఎస్ఎన్ జూనియర్ కళాశాల, ఆర్ఆర్ డిఎస్ డిగ్రీ కళాశాల, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సుమారు 500 మందితో ప్రకాశం చౌక్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నా మట్టి నా దేశం నినాదంతో ర్యాలీ నిర్వహించారు.

పెనుగొండ : పెనుగొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్‌పి రవిప్రకాష్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి మనోహర చారి, సిఐ నాగేశ్వరరావు, ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.

ఆచంట : కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు అనుసరించి పంచాయతీరాజ్ కమిషనర్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు ఆచంట మండలంలో బుధవారం

పెనుమంట్రలో...

ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. నా దేశం-నా భూమి నా మట్టి నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం అనే సందేశంతో శిలాఫలకాలను ఆవిష్కరించారు. మండలంలో ఆచంట, కొడమంచిలి, పెనుమంచిలి, వల్లూరు, భీమలాపురం, ఆచంట వేమవరం పలు గ్రామాల్లో ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్, కోట సరోజినీ వెంకటేశ్వరరావు, జక్కంశెట్టి చంటి, గణేశుల శేషవాణి, సుబ్బారావు, నేలపూడి బేబీ రామ్మోహన్‌రావు, ఎంఇఒ రాజేంద్రప్రసాద్, ఇరిగేషన్ ఎఇ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెనుమంట్ర : గ్రామం కోసం త్యాగం చేసిన వీరుల సేవలు మరువరాదని ఎంపిడిఒ వి.పూర్ణబాబ్జి అన్నారు. మండలంలోని పొలమూరు, పెనుమంట్ర, మాముడూరు, సోమరాజు ఇల్లింద్రపర్రు, గరువు మల్లిపూడి, జుత్తిగ, నత్తారామేశ్వరంతో పాటు పలు గ్రామాల్లో నా భూమి - నా దేశం నేల తల్లికి నమస్కారం - వీరులకు వందనం, ఆజాదీ కా అమృత్ మహోత్సవ వేడుకల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలిదిండి పెద్ద సుబ్బరాజు (పిఎస్ఆర్), ఎర్రమిల్లి నరసింహరావు, కలిదిండి రఘునాథరాజు, దండు చంద్రరాజు (తాతరాజు), పెన్మెత్స వెంకట్రాజులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పొలమూరు సర్పంచి కాకర రాజేశ్వరరావు, ఉప సర్పంచి కలిదిండి దినేష్‌రాజు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైసిపి నేతలు, ఎన్ఆర్ఇజిఎస్ టిఎ ఎం.బాపూజీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉండి : ఆజాదీ కా అమృత్ మహోత్సవం ముగింపు వేడుకల్లో భాగంగా మండల వ్యాప్తంగా నా భూమి నా దేశం కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సర్పంచుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఉండి, యండగండి, ఉప్పులూరు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచులు కమతం సౌజన్య బెనర్జీ, గోగులమండ చిన్నకృష్ణమూర్తి, యర్రా దుర్గారావు పాల్గొని మాట్లాడారు. ఉండి గ్రామానికి చెందిన కెప్టెన్ గాదిరాజు రామభద్ర రాజు (సుబేదార్ రాజు) జ్ఞాపకార్థం శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణ రాజు, ఉండి గ్రామ ఉపసర్పంచి గొట్టుముక్కల కల్యాణ్‌వర్మ, ఇన్‌ఛార్జి తహశీల్దార్ వీరాస్వామినాయుడు పాల్గొన్నారు.

ఆకివీడు : సమాజంలో ప్రతిఒక్కరూ స్వార్థ రహితంగా సమాజాభివృద్ధిలో భాగం కావాలని చైర్‌పర్సన్ జామి హైమావతి పిలుపునిచ్చారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో వారం రోజులు జాతీయస్థాయిలో చేపట్టే నా మట్టి నాదేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా చైనా సరిహద్దుల్లో సైనిక విభాగంలో పనిచేస్తూ విదేశీయ దాడుల్లో చనిపోయిన ఆకివీడు శాంతినగర్‌కు చెందిన వివి.నాగ గోవర్ధన్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కమిషనర్ కృష్ణమోహన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్ పర్సన్ పుప్పాల సత్యనారాయణ, కౌన్సిలర్లు దొడ్డి జగదీష్, ఎన్.నాగేశ్వరరావు, గేదెల అప్పారావు పాల్గొన్నారు.

నేత్రాల పట్ల జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజాశక్తి - గణపవరం

కంటి చూపు పట్ల తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని మేక్సివిజన్ కంటి ఆసుపత్రి టెక్నీయషన్ ఫణికృష్ణ కరుణాకరన్ శేఖర్ అన్నారు. గణపవరం లయన్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక చాణక్య కాలేజీ విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి క్లబ్ అధ్యక్షులు రావూరి నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నాయకులు కిలారి రవి, సిహెచ్.రవికుమార్, బొడ్డు గిరి, ఎస్.వాసు, కె.సత్యనారాయణమూర్తి, వెల్లంకి నరేష్, కాలేజీ ప్రిన్సిపల్ అడబాల సూరిబాబు పాల్గొన్నారు.

నేడు ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి - గణపవరం

మండల కేంద్రమైన గణపవరం సాయిబాబా మందిరంలో గురువారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మందిరం నిర్వాహకులు తెలిపారు. భీమవరం విష్ణు కాలేజీ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి రోగులకు వైద్యం అందిస్తారని చెప్పారు. గణపవరం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


ఎంపీలు మిథున్‌రెడ్డి, భరత్‌లతో పరమేశ్వరరావు

మిథున్‌రెడ్డిని కలిసిన పరమేశ్వరరావు

పాలకోడేరు : ఎంపీ, వైసిపి జిల్లా కో-ఆర్డినేటర్ మిథున్ రెడ్డిని వైసిపి ముఖ్య నేత, గొరగనమూడి గ్రామానికి చెందిన బల్లా పరమేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన పరమేశ్వరరావు ఆక్కడికి వచ్చిన మిథున్‌రెడ్డి , రాజమండ్రి ఎంపీ భరత్‌లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి, పార్టీ స్థితిగతుల గురించి పరమేశ్వరరావును వారు అడిగి తెలుసు కున్నారు.

కాపులను బిసిల్లో చేర్చాలి : జోగయ్య

పాలకొల్లు : కాపుల్లో 80 శాతం పైగా సామాజికంగా, ఆర్థికంగా, విద్యా, వైద్య పరంగా వెనుకబడి ఉన్నారని, వారిని బిసిల్లో చేర్చాలని మాజీ ఎంపీ చేగొండి హరరామ జోగయ్య కోరారు. కాపు సంక్షేమ సేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం పాలకొల్లు కాపు సంక్షేమ సేన సారథ్యంలో లయన్స్ కమ్యూనిటీ హాలులో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జోగయ్య మాట్లాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లినీడి బాబి మాట్లాడుతూ కాపు సేన రానున్న ఎన్నికల్లో పవన్‌కల్యాణ్‌కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు.

సాగునీటికి ఇబ్బందులు రానివ్వం

ప్రజాశక్తి - వీరవాసరం

సార్వాలో సాగు నీటికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని ఇరిగేషన్ ఎఇ బివివి.సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఇరిగేషన్ డిఇ కె.శ్రీనివాస్‌తో కలిసి మత్స్యపురిలో సాగునీటి ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాలుగు రోజులుగా మత్స్యపురి కొత్తకాలువ ఆయకట్టు సాగునీరు ఇబ్బందులు వస్తున్నాయంటూ రైతులు తెలపడంతో అందుకు గల కారణాలను ఆయన వివరించారు. పశ్చిమ కాలువకు జి అండ్ వి కాలువ నుంచి తగినంత స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని తెలిపారు. వేంద్ర వద్ద కాలువ గట్లు పొర్లిపోతున్నాయన్నారు. మత్స్యపురి వద్ద కూడా కాలువలో ఉండాల్సిన లెవెల్ రెండున్నర అడుగుల లోతు ఉంటుందన్నారు. ఇక్కడ కాలువ వెడల్పు ఉండాల్సిన దాని కంటే నాలుగు మీటర్ల వెడల్పు అదనంగా ఉందన్నారు. దీనికి తోడు లోతు కూడా కూడా ఎక్కువ ఉండటం గమనించామన్నారు. ఈ పరిస్థితుల వల్లే కావాల్సినంత నీటి మట్టం ఉన్నప్పటికీ పంటచేలకు నీరు ఎక్కడం లేదన్నారు. ఇక్కడ నెలకొన్న సాంకేతిక ఇబ్బందులను కూడా రైతులు అర్థం చేసుకోవాలన్నారు. మత్స్యపురిలో కాలువకు అడ్డం వేసుకుని వంతుల వారీ విధానంతో సాగునీరు మళ్లించుకోవాల్సి ఉంటుందని చెప్పారు.

రోడ్డు ప్రమాద బాధితునికి సాయం

పోడూరు : మండలంలోని జిన్నూరు గ్రామ పంచాయతీ జిన్నూరుపాలేనికి చెందిన కుక్కల వెంకట సత్యనారాయణ కుమారుడు కుక్కల వంశీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగృహం చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ వంశీని బుధవారం పరామర్శించి రూ.పది వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుణ్ణం నాగబాబు, గ్రామ సర్పంచి జమ్ము బేబీ మహాలక్ష్మి బుజ్జి, వైస్ ప్రెసిడెంట్ గోపాల్‌రాజు, భూపతిరాజు చిన సూరి, ఎంపిటిసి సభ్యులు పద్మావతి పాల్గొన్నారు.

42కెవి ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

ప్రజాశక్తి - పోడూరు

మండలంలోని జిన్నూరు గ్రామం జున్నూరుపాలెం జగనన్న కాలనీలో రూ.16 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన 42 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుణ్ణం నాగబాబు, గ్రామ సర్పంచి జమ్ము బేబీ మహాలక్ష్మి బుజ్జి, గ్రామ వైస్ ప్రెసిడెంట్ గోపాల్‌రాజు, భూపతిరాజు చిన సూరి, ఎంపిటిసి సభ్యులు కడలి పద్మావతి, చెల్లుబోయిన సత్యనారాయణ, మీసాల నర్సింహులు, జుత్తిగ దుర్గ శ్రీను పాల్గొన్నారు.

చిరంజీవిపై విమర్శలు తగవు : బండారు

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

చిరంజీవిపై విమర్శలు చేయడం వైసిపి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని, రాష్ట్ర అభివృద్ధి కోసం చిరంజీవి సూచనలు చేస్తే దాన్ని రాజకీయం చేయడం తగదని మాజీ ఎంఎల్ఎ బండారు మాధవనాయుడు అన్నారు. నరసాపురం రాయిపేటలో తన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో ప్రాజెక్టులు ముందుకు సాగాక, పెట్టుబడులు, అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక రాష్ట్రం వెనుకబడి పోయిందన్నారు. అటువంటి సమయంలో రాష్ట్రాభివృద్ధి కోసం ప్రాధాన్యత ఇవ్వాలని పెద్దమనిషిగా చిరంజీవి ఒక సలహా ఇచ్చారన్నారు. దశబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తి చిరంజీవి అని అన్నారు. సలహాలు, సూచనలు, ఇచ్చేవారిని విమర్శించడం ఆపి, రాష్ట్రాన్ని అభివృద్ధి ఎలా చేయాలో చూడాలన్నారు.

ఘనంగా మహేష్‌బాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఆచంట

సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలను ఆచంట నెహ్రూ, కచేరి సెంటర్లలో కృష్ణ-మహేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బాణసంచా కాల్చి భారీ కేక్ కట్ చేశారు. ఆచంట కచేరి సెంటర్‌లో ద్వారంపూడి మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిర్యానిని సర్పంచి కోట సరోజిని వెంకటేశ్వరరావు పేదలకు అందించారు. పురవీధుల్లో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి అభిమానులకు శుభా కాంక్షలు తెలిపారు. త్వరలో కీర్తిశేషులు ఘట్టమనేని కృష్ణ విగ్రహం ఆచంటలో ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనవర్తి విజయ్ కుమార్, మనవర్తి శుభకరరావు, బొట్ల చక్రి, పీతల జ్ఞానరాజ్, మనీషా టైలర్, చిట్యాల శ్రీనివాస్, ఈతకోట మహేష్, పడమట సుబ్రహ్మణ్యం బాబ్జి టైలర్స్, గరువు రామారావు, నరేంద్ర, పట్టాభి, వెంకట్ నారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

పాలకొల్లు : సినీ హీరో మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం ఎంఎంకెఎన్ఎం మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షులు మేడికొండ శ్రీనివాస్, సంఘ అధ్యక్షులు ఉద్దగిరి మణికంఠ పాల్గొన్నారు.

ఆదివాసీల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రకృతి బిడ్డలైన ఆదివాసీలు, గిరిజనుల అభ్యున్నతికి వైసిపి ఎనలేని కృషి చేస్తుందని మెట్ట ఎస్‌టి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సింగం సుబ్బారావు అన్నారు. ఉప్పరగూడెంలో ఆదివాసీ గిరిజనుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడారు. ఏకలవ్యుడు విగ్రహానికి మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, ద్వారకా తిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు ముప్పిడి సంపత్ కుమార్, దృశ్యకళల అభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ మానికొండ వెంకటేశ్వరరావు, గిరిజన రత్న సింగం పట్టాభి, జానకమ్మల ట్రస్ట్ ఛైర్మన్ సింగం కృష్ణ, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చీకటిమిల్లి మంగ రాజు, వైసిపి మోదుగగుంట నాయకులు కట్టా జానకి రామయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా నిర్వహించిన సభలో కర్రి భాస్కరరావు మాట్లాడారు. అనం తరం వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమ తులు అందించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు.

పెనుమంట్ర : ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఎరుకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కుతాడ పెద్ద సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం బ్రాహ్మణ చెరువు సివిల్ సప్లై గోడౌన్ వద్ద ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బండి ప్రసాద్, కోశాధికారి బండి రాంబాబు, సమన్వయకర్త వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సాల వెంకటేశ్వరరావు, పాలకుర్తి పెద్దిరాజు, మసేను, గాడా లవరాజు, మానుపాటి సత్తిబాబు, మంగరాయ ప్రసాద్, నల్గొండ శ్రీనివాస, జిల్లా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పాలకొల్లు : ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం సందర్భంగా పాలకొల్లు గాంధీ బొమ్మ సెంటర్‌లోని ఏకలవ్యుని విగ్రహానికి ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంఎల్ఎ కార్యాలయంలో ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తే ఎస్‌సి సామాజిక తరగతిపై ప్రత్యేక శ్రద్ధ చూపి వారి డిమాండ్లను పరిష్కరించేలా చంద్రబాబు పనిచేస్తారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ రాష్ట్ర మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరివరప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన కార్పొరేషన్ మాజీ మెంబర్ సుభావత్ సోమ్లనాయక్, గిరిజన సీనియర్ నాయకులు తోకల నాగభూషణం, ఎస్‌టి సెల్ అధ్యక్షులు సాలా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బండి రాజేష్, కూతాడ శ్రీనివాసరావు, జి.రాజేశ్వరి, పట్టణ అధ్యక్షుడు జల్లి యేసు, సంగ కృష్ణ పాల్గొన్నారు.

టిడిపితోనే బిసిల అభ్యున్నతి : ఎంఎల్ఎ రామరాజు

ప్రజాశక్తి - కాళ్ల

బిసిల అభ్యు న్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు అన్నారు. మండలంలోని జక్కరంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంతెన రామరాజు ఇంటింటికీ వెళ్లి సమస్యలను తెలుసుకోవడంతోపాటు పెరిగిన విద్యుత్ ఛార్జీలు, గ్యాస్ ధరలు, ఇంటి, చెత్త పన్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన ఆరో వార్డు పంచాయతీ బోర్డు మెంబర్ ముత్యాలపల్లి గంగాసూరమ్మ, నవీన్ దంపతులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు జివి.నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

కాళ్ల మండలం జక్కరంలో..

ఆచంట : ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రబాబుతోనే సాధ్యపడుతుందని మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. టిడిపితోనే భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని మండలంలోని వల్లూరులో ఆయన బుధవారం ప్రారంభించారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

పాస్‌పోర్టు పోయినది

GUBBALA NAGARJUNA అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది.23-03-2021న U8127454 నెంబరు గల పాస్‌పోర్టు మంజూరుచేసారు. సదరు పాస్‌పోర్టు జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు ది.29-2-2023న నరసాపురం పట్టణం, మెయిన్‌రోడ్‌కు వెళ్లుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినదీ. గాన, నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రిందీ చిరునామాకు అందించగలరని కోరుతు న్నాను.

GUBBALA NAGARJUNA
S/o. Gubbala Suryanarayana
D.No. 4-220, Peethanivari merka
Yarramsettivari palem, Narasapuram (M)
West Godavari Dist, A.P.

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
0.S.NO.1400 OF 2023

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Senior Manager (Law)
...Plaintiff

And

Sri Yendapalli Vamsidhar, father's name not known to plaintiff, aged about 46 years,Occ ; Associate profesar,Swaranadhara College Of Engg&tech, R/o 14-10-8, Anil Nivas, Roypeta, Narspur-534275 W.G
...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.5,14,884 .77Ps. (Rupees Five Lakh Fourteen Thousand Eight Hundred Eighty Four and Seventy Seven Paise only) together with subsequent interest @2.95% per month com pounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to 04-10-2023 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు అయిన నాగరాజు శ్రీనివాసరాజు, s/o. సీతారామరాజు, కొండలరావుపాలెం, పెదవేగి వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయు బహిరంగ ప్రకటన ఏమనగా నా క్లయింటు పేరున గల నెం. 3071/2007, 3072/2007ర్లు రెండు ఒరిజినల్ దస్తావేజులను ది.26-7-2023వ తేదీన సుమారు ఉదయం గం.10-00ల సమయంలో జిరాక్స్ తీయించుకొను నిమిత్తం నా క్లయింటు వారి ఇంటివద్ద నుండి పెదవేగి వెళ్ళుచుండగా మార్గం మధ్యలో ఎచ్చటనో పడిపోయినవి. సదరు రెండు ఒరిజినల్ క్రయ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి తెలియపర్చగలరు.

T.V. Viswanadham, Advocate, Eluru
Cell : 9441040029

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICTAT::HAYATHNAGAR

O.S.No. **804** OF **2021**

BETWEEN:-
GundaRamulu ...Plaintiff
AND
TummalaVeeraVenkataBala GangadharaTilak & Another
........Defendants

To,
D-1.
TummalaVeeraVenkataBalaGangadharaTilak, S/o.T. NageshwaraRao, Aged about 40 Years,Occ: Private Service, R/o. Polangi (PO),Vundrajavaram, Tanuku (Tq),West Godavari District, A.P .

The plaintiff herein had filed the above suit for Declaration of title & Consequential Injunction & declareRegd.Sale Deed as null and void not binding on plaintiffin respect of suit schedule property against the defendants including you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 30.08.2023 at 10.30 a.m. Therefore you may appear before the Hon'ble Court either personally of through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.

Hence this notice
[BY ORDER OF THE COURT]
Sd/-
M/s. N. PANDU,
Advocate.
ShobanagarColony, Turkayamjal,
Rangareddy District.

PUBLIC NOTICE

1. నా క్లయింటు ఏలూరు జిల్లా, నిడమర్రు మండలం, అడవికొలను గ్రామస్తులు డో.నెం. 4-313, **మురకాటి శ్రీను, S/o. భైరాగి** అను వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది.

నా క్లయింటు అడవికొలను గ్రామం, R.S. No. 845/1 లో చుగు॥ య. 0.03 సెంట్లులో ఆర్‌సిసి బిల్డింగ్ సగ భాగం (దక్షిణం వైపు) 72.6 చుగు॥లు ఆస్తి రిజిష్టర్డ్ ది. 27-06-2020, డాక్యుమెంట్ నెం. 2636/2020, మురకాటి రామరాజు, మురకాటి శ్రీను మరియు మురకాటి రవణమ్మ ఆస్తిని రెండు భాగాలుగా పంచుకున్నారు. ఈ ఆస్తి ఒరిజినల్‌గా (లేటు) మురకాటి చిన అప్పన్న, S/o. భైరాగి అను వారు 1650/1982 ఈ డాక్యుమెంట్ ద్వారా మద్దాల రామారావు, S/o. అక్కయ్య అను వారి నుండి కొనుగోలు చేసారు. మురకాటి చిన అప్పన్న గారు వారి భార్య నరసమ్మ మరియు కొడుకు మురకాటి భైరాగి గారి మరణానంతరం ఈ ఆస్తిని పంచుకోవడం జరిగినది. వీరు మరణించినట్లుగా పంచాయతీలో నమోదు చేయకపోవడం వల్ల నాన్ అవైలబులిటీ సర్టిఫికెట్స్ ఈనెల 04-08-2023వ తేదీన సంబంధిత గ్రామపంచాయతీ అడవికొలను ద్వారా పొందడం జరిగింది.

కావున ఎవరైనా (లేటు) మురకాటి చిన అప్పన్న గారికి వారసులుగా ఉన్నట్లయితే (పైన తెలిపినవారు కాకుండా) దయచేసి ఈ ఆస్తికి సంబంధించి ముందుకు వచ్చి వారి అభ్యంతరాలు ఏడు రోజులు వ్యవధిలో తెలియజేయవలసినదిగా కోరుచున్నాము. లేనియెడల ఎవరికీ అభ్యంతరాలు లేవని గుర్తించిన తదుపరి మా క్లయింటు పైన తెలిపిన వారికి లోను జారీ చేసిన తదుపరి వచ్చే అభ్యంతరాలకు మా క్లయింటు బాధ్యులు కారని యావన్మందికి తెలియజేయడమైనది.

ఆస్తి వివరం 'ఎ' షెడ్యూలు

1. ఏలూరు జిల్లా, నిడమర్రు మండలం, గణపవరం సబ్ డిలో చేరిన అడవికొలను మేజరు గ్రామపంచాయతీ ఏరియాలోని అడవికొలను గ్రామం తాలూకు రి.స. నెం. 845/1, య. 0.03 ట్లులో దక్షిణం వైపు య. 0-01 1/2ట్లు లేక చుగు॥ 72.6 స్థలమున్నూ అందలి డోర్ నెం. 4-217ఎ గల ఆర్‌సిసి బిల్డింగ్‌లో దక్షిణం వైపు వాటాకు హద్దులు.

తూర్పు: పూర్వం రుంకాల రామారావు, ప్రస్తుతం కట్టమంచి సన్యాసి గారి స్థలం అ. 13.00లు.
దక్షిణం: కట్టమంచి సన్యాసి గారి స్థలం అ. 50-04 అంగుళాలు. **పడమర:** 20 లింకులు వెడల్పు గల పంచాయతీ రోడ్డు అ. 13-00లు. **ఉత్తరం:** యిందలి 'బి' షెడ్యూలు ఆస్తి అ. 50.04 అంగుళాలు.

పమ్మి వి.నాగ వీరభద్రుడు
అడ్వకేట్, తాడేపల్లిగూడెం
ప॥గో॥జిల్లా, సెల్: 7702311197

PUBLIC NOTICE

This Public Notice is given on the instructions of my client **MURAKATI SRINU,** S/o. **BHAIRAGI** of Adavikolanu Village, Nidamarru Mandalam, Eluru District, A.P.,

That my client has acquired the below mentioned schedule property under a Regd. Partition **Deed 2636/2020, dated 27-06-2020** executed among by 1. Murakati Ravanamma, W/o. Bhairagi, 2. Murakati Srinu, S/o. Bhairagi, 3. Murakati Ramaraju, S/o. China Appanna from the Link Document 1650/1982, Regd at Ganapavaram SRO originally the property belonged to Murakati China Appanna, S/o. Bhairagi later Murakati China Appanna died intestate and his wife Narasamma also died, his Son Bhairagi was also died. None of the deaths were Registered non availability certificates were collected from Respective Gram Panchayathi, Adavikolanu on 04-08-2023. In the said Partition Murakati Ravanamma, W/o. Bhairagi and her son Srinu got 'A' Schedule Property. Therefore this public notice is issued to all that anybody belongs to Murakati China Appanna family has any claims over schedule property come ford with documentary proof within 7 days from the date of notice to the undersigned. Else her shall be deemed that there are no claims or objections over the schedule property and the transaction will be processed with.

DOCUMENT 'A' SCHEDULE

Eluru Dist., Ganapavaram Registration Sub District, Nidamarru Mandal, Adavikolanu Village in R.S. No. 845/1 in that Ac. 0.03 cents in that together in side 72.6 sq.yards RCC Building, southern side portion D.No. 4-277A is bounded by:

EAST: Previously Tankala Rama Rao site present Kottamanchi Sanyasi Site 13 feet.
SOUTH: Site of Kottamanchi Sanyasi 50.4 feet.
WEST: 20 feet width Panchayat Road 13 feet.
NORTH: B Schedule property 50.4 feet.

PAMMI V.NAGA VEERABHADRUDU
Advocate, Tadepalligudem
W.G.Dist., Cell: 7702311197